





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 4, జూన్, 2025

## దేశానికే తలమానికంగా
# భూ భారతి చట్టం రూపకల్పన

6లో

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఆగస్టు 15 నాటికి భూ సమస్యలను పరిష్కరించి రైతులకు భూ భద్రత కల్పిస్తాం
- మనిషికి ఆధార్ ఉన్నట్లు ప్రతి భూమికి భూధార్ వ్యవస్థ ఏర్పాటు
- నాట్ల కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ
- ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం




## విపత్తు సమయంలో నష్టాల నివారణకు
# పటిష్ట చర్యలు

- ప్రమాద హెచ్చరికలు గ్రామ స్థాయి వరకు త్వరగా చేరుకునేలా పటిష్ట చర్యలు
- ప్రతి గ్రామంలో వల్నరబుల్ ప్రాంతాలు, రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించాలి
- ప్రతి మండలంలో గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం
- జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి)పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వివరాలు 7 లో..



## మహోన్నత ఆశయంతో
# ఇందిరా డెయిరీ ఏర్పాటు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- ప్రతి ఒక్కరికి రెండు గేదెలు
- సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన పనిలేదు
- ఇందిరా డెయిరీ ఏర్పాటు పై అధికారులతో సమీక్ష చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

5లో



## ప్రభుత్వ పాఠశాల ద్వారా
# నాణ్యమైన విద్య సాధ్యం

- బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి
- ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడి ఓసి కార్యాలయం లో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. 2వ పేజీలో...



## ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉండాలి

- ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి
- వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల

3లో

# జీవో నంబర్ 8ని సవరించాలి

### ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి

### అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ

### మంత్రి సీతక్క కు వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పై ఐసిడిఎస్ మంత్రి సీతక్క ని ములుగు జిల్లా క్యాంప్ ఆఫీస్ లో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ ఈ మధ్య ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 8ని సవరించాలని, మినీ టీచర్స్ పెండింగ్ వేతనాలు, 24 రోజుల సమ్మె కాలం వేతనాలు, ఇతర హామీలపైన మంత్రి తో చర్చలు జరిగాయి. చర్చల అనంతరం మంత్రి సీతక్క స్పందిస్తూ జీవో నంబర్ 8ని వెంటనే సవరిస్తామని, 2024 జులై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడి ఉద్యోగులందరికీ పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ వర్తించే విధంగా ప్రత్యేకంగా సర్కులర్ ఇవ్వాలని కోరగా అదేవిధంగా సర్కులర్ ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. మినీ టీచర్స్ 11 నెలల పెరిగిన వేతనాలు ఏరియర్స్ చెల్లించడం కోసం ప్రయత్నం జరుగుతుందన్నారు. కారుణ్య నియామకాలు కూడా ఇచ్చే విధంగా పరిశీలన చేస్తున్నామని అన్నారు. 24 రోజుల సమ్మె వేతనాలు తప్పకుండా చెల్లిస్తామని, ఆర్థిక పరిస్థితి బాలేదు కాబట్టి కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది కొంత ఓపికతో ఉండాలని, దసరా సందర్భంగా రెండవ దఫాలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తామని అన్నారు. ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరగా ఈ అంశాన్ని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని ఇతర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి రాష్ట్ర కోశాధికారి పి.మంగ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమాకుమారి, ములుగు జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు సరోజన, జిల్లా అంగన్వాడి నాయకులు భాగ్యమ్మ, ధనలక్ష్మి, రుక్మిణి, సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జయరాజ్‌కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం

### సింగరేణి సంస్థ సీఎండీ బలరామ్





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ఆణిముత్యం, ప్రజాకవి, ప్రకృతి కవి, సినీ గేయ రచయిత, కాళోజీ అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమనేత జయరాజ్ కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణమని సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదు పెరేడ్ గ్రౌండ్‌లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ఉద్యమకారులకు నగదు బహుమతిని అందించే కార్యక్రమంలో భాగముగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా రూ 1కోటి నగదు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సింగరేణి సి అండ్ ఎండీ సింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో జయరాజ్ ని ఘనముగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజాకవి జయరాజు తెలంగాణ ఉద్యమకారులకు అందించిన నగదు బహుమతికి ఎంపిక కావటం సింగరేణీయులందరికీ గర్వకారణమనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయరాజ్ కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. జయరాజ్ సింగరేణిలో ఫిట్టర్ గా ఉద్యోగంలో నియామకమై, సింగరేణి కార్మికుల సమస్యలపరిష్కారం కోసం నెలరోజులు చేసిన సమ్మెతో పాల్గొన్నాడని, ఎవరు ప్రలోభ పెట్టినా జయరాజ్ తన పంథా వీడలేదు అని తెలిపారు. అనంతరం జయ రాజ్ మాట్లాడుతూ సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని తెలిపారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిధులుగా డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పా),( పి,పి) కే.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సిఎంఓఏఐ కార్పొరేట్ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి, జిఎం(వెల్ఫేర్), సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఈఈ సెల్ హెచ్ఓడి, సింగరేణి సూపర్‌బజార్ ఎండి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య సాధ్యం

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బడిఈడు కలిగిన 6 నుండి 14 సం. వయసు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు. బడి మధ్యలో మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో అధికారులు ప్రభుత్వ పాఠశాలలకు ఎవరైతే పిల్లలను పంపించడానికి ఇష్టపడటం లేదో దానికి గల కారణాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు అందించే నాణ్యమైన విద్య గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లావ్యాప్తంగా రానున్న రెండు వారాల్లో శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించి వాటికి తగిన మరమ్మతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల్లో ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేసి అన్ని పాఠశాలలకు అందించాలని అధికారులను ఆదేశించారు. భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయాలు, పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 100% ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మెప్మా పీడీ రాజేష్,జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి ఇందిర, మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్‌కు బంగారు బాటలు వేద్దాం

### అన్ని ఏరియాల్లోనూ నూతన గనుల సాధనకు ముమ్మర ప్రయత్నాలు

### కంపెనీ అభివృద్ధికి ప్రతీ ఏరియా జీఎం ప్రణాళికలు సిద్ధం చేయాలి

### ఉత్పత్తి, నాణ్యత, బొగ్గు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### ఉద్యోగుల, అధికారుల పని గంటలపై, క్రమశిక్షణపై శ్రద్ధ వహించాలి

### సీఎండీ ఎన్.బలరామ్

### తొలిసారిగా కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుంచి ఒక్కో జీఎంతో ప్రత్యక్ష సమీక్ష



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** సింగరేణి సంస్థలోని 12 ఏరియాల ప్రస్తుత గనుల పరిస్థితి, భవిష్యత్‌లో చేపట్టబోయే గనుల సాధన కు అవలంబించాల్సిన కార్యాచరణపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లి సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు, ఉద్యోగులకు కర్తవ్య బోధచేస్తున్నారు. ఇందులో భాగంగా సంస్థ ప్రధాన కార్యాలయమైన కొత్తగూడెంలోనే ఉంటూ ఉద్యోగులందరినీ కలుస్తూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు. ఇటీవల కంపెనీలోని మేనేజర్ స్థాయి అధికారులతో, అలాగే కంపెనీలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ లైసన్ అధికారులతో, ఉద్యోగ సంఘాల నాయకులతో మాట్లాడిన సీఎండీ... మంగళవారం ఏరియా జీఎంలతో ఎప్పుడూ లేని విధంగా ఒక్కొక్కరితో ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించి భవిష్యత్ పై దిశా నిర్దేశం చేశారు. ఏరియా జీఎంలతో తొలిసారిగా సుదీర్ఘంగా 10 గంటల పాటు ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు. కంపెనీ విస్తరణపై అలాగే కంపెనీ ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంలో ఏరియా జీఎంలు పోషించాల్సిన పాత్రను కూలంకశంగా వివరించారు. ఆయా ఏరియాల్లో ఉన్న సమస్యలు, వాటికి సంబంధించిన పరిష్కారాలను సూచిస్తూ సమీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా ఉత్పత్తి సాధనలో కీలకమైన ఓవర్ బర్డెన్ తొలగింపులోనూ ఎదురయ్యే సమస్యలను తొలగించేందుకు సంబంధిత కాంట్రాక్టర్లతోనూ అప్పటికప్పుడే మాట్లాడి వారి ఇబ్బందులను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బొగ్గు నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని స్పష్టం చేశారు. పనుల్లో సమర్థత ప్రదర్శించని వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే నూతన గనులు లేకపోతే ఇల్లందు, మణుగూరు, బెల్లంపల్లి తదితర ఏరియాల భవిష్యత్ ఉండదని, ఈ నేపథ్యంలో నూతన గనుల కోసం ప్రయత్నాలు సాగించాలన్నారు. ముఖ్యంగా అటవీ అనుమతుల సాధనలో ఎలాంటి జాప్యం జరగకూడదన్నారు. భూ గర్భ గనుల్లోనూ నష్టాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కంపెనీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శాంతిఖని, అడ్రియాలా లాంగ్ వాల్ ప్రాజెక్టులో నష్టాల నివారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. నైనీ లో బొగ్గు ఉత్పత్తి పైనా ఈ సందర్భంగా సమీక్షించారు. బొగ్గు రవాణాను సాఫీగా చేయాలన్నారు. నాణ్యత పెంపుదల చర్యలో భాగంగా సత్తుపల్లి వద్ద ఒక కోల్ వాషెరీ ఏర్పాటుకు గల అవకాశాలను కూడా పరిశీలించాలని కోరారు. కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్య నారాయణ, డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పర్సనల్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ యస్.డి.ఎం.సుభాని, జనరల్ మేనేజర్ సి.పి.పి. ఎ.మనోహర్, ఏరియాల జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ జనరల్ మేనేజర్లుపాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 4, జూన్, 2025

# నిరుపయోగంగా ఫారెస్ట్ స్టేషన్ కంటైనర్స్

**నిధులు లేకనా ! సిబ్బంది కొరతా!**

**వినియోగం లేక వన్యమృగాలు, అటవీ సంపదకు రక్షణ కరువు.**



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం రేంజ్ పరిధిలో, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఫారెస్ట్ స్టేషన్స్ ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ పెట్టిన కంటైనర్స్ నిరుపయోగంగా మిగిలిపోయాయి. అశ్వాపురం రేంజ్ పరిధిలో గొందిగూడెం,సెక్షన్ పరిధిలో వెంకటాపురం రైల్ గేటు వద్ద, సారపాక సెక్షన్ పరిధిలో పుష్కర వనం, కృష్ణ సాగర్ బీట్లో 2కంటైనర్స్ ఏర్పాటు చేశారు. వీటి నిర్మాణ ప్రధానోద్దేశం అటవీ భూముల సంరక్షణ, నిర్మాణం కోసం పనిచేయటమే వీటి ప్రధాన ఉద్దేశం. అటవీ ప్రాంతంలో పర్యవేక్షించడానికి, నేరాలను నియంత్రించడానికి, అటవీ సంపదను, వనరులను కాపాడుతూ, వన్యమృగాల రక్షణకు ఫారెస్ట్ స్టేషన్లో సిబ్బంది ఎంతో ఉపయోగ ఉంటుందని నిర్మాణం చేపట్టారు. కానీ వాటికి కావలసిన వనరులు సోలార్ సంబంధిత పరికరాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం, ప్రత్యేకంగా రెగ్యులర్ సిబ్బందిని నిర్మించకపోయిన, బేస్ క్యాంపు ద్వారా ప్రతి స్టేషన్లో ఐదుగురిని నియమించాల్సి వస్తుంది. నెల, నెల వారికి కావలసిన జీతభత్యాలను చెల్లించటానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు చెల్లిస్తేనే ఫారెస్ట్ స్టేషన్ల వల్ల ఉపయోగం ఉంటుందని మండల పరిధిలో పర్యవరణ ప్రేమికులు, తెలియజేస్తున్నారు. అటవీశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఫారెస్ట్ స్టేషన్స్ ఉపయోగం లో ఉండేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సు





**పాల్గొన్న ఎమ్మెల్యే జారె**

**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 3వ తేది నుంచి 20వ తేది వరకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలపరిధిలోని రాచూరుపల్లి, నాచారం గ్రామపంచాయతీ కార్యాలయాలలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే జారె ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గతంలో అమలులో ఉన్న ధరణి వ్యవస్థ వల్ల అనేకరకాల అన్యాయాలు భూ సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారన్నారు. భూముల రిజిస్ట్రేషన్లు హక్కుల నిర్ధారణ రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాల్లో స్పష్టత లేకపోవడంతో రైతులు భూస్వాములు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తరువాత భూభారతి అనే కొత్త పారదర్శకమైన ప్రజల మేలు కాంక్షించే చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం పైలట్ ప్రాజెక్టులుగా కొన్ని మండలాల్లో విజయవంతంగా అమలై ప్రజల మద్దతు పొందింది.ఈ సదస్సులలో ప్రజలకు కొత్త చట్టం ప్రయోజనాలు విధివిధానాలు వివరించబడతాయని తెలిపారు. గత చట్టం వల్ల నష్టపోయిన వారు అన్యాయానికి గురైన వారు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో పంచాయతీ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చునని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మల్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించి త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భగవాన్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వాణి , ఆర్ఐలు వీరస్వామి, భిక్షమయ్య, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు,మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, పిఏసీఎస్ చైర్మన్ ఎల్లిన రాఘువరావు, జిల్లా దిశాకమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, శ్రీరాముల ప్రసాద్ , సోయం మల్లికార్జునరావు, బుద్దే కోటేశ్వరరావు, రావు గంగాధరరావు, చీకటి శ్రీనివాసరావు , చిన్నశెట్టి యుగంధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైంది..?

**రాజీవ్ యువ వికాసం ఉందా?.. లేదా..?**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి ఎంతవరకు వచ్చింది?**

**ఆరు గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయాలి**

**మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్**



**కొత్తగూడెం మున్సిపాలిటీ,సూర్య (మేజర్న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న హామీలు నీటిమీద రాతలే అని కొత్తగూడెం మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భారంగా మారిందని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్లు 70,322 అయితే 47,285 ఇండ్ల నిర్మాణానికి మాత్రమే అనుమతులు వచ్చాయన్నారు.కాగా కేవలం 18వేల ఇండ్లు మాత్రమే నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు.కానీ లబ్ధిదారులు పునాది వరకు ఇల్లు నిర్మాణం మొదలుపెట్టిన తర్వాతనే అమౌంట్ చెల్లిస్తామని అనడం లబ్ధిదారులను ఇబ్బంది పెట్టడమేనని, వారు అప్పులు చేసుకొని ఇల్లు కడితే చెల్లిస్తారో.. చెల్లించారో తెలియని పరిస్థితిలో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసాన్ని అమలు చేసి నిరుద్యోగ యువతకు రూ.3 నుంచి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు.కల్లబొల్లి కబుర్లతో ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులను నట్టేట ముంచారని దుయ్యబట్టారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలంటూ హైదరాబాదులో నిరుద్యోగ యువత నిరసన చేపట్టారని గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలుపై ఈ ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రజల పక్షాన ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు.

## భూభారతి చట్టం అవగాహన సదస్సులు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో భూ భారతి చట్టం అవగాహనా సదస్సుల మండల తాసిల్దార్ లంకపల్లి .వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారము నిర్వహించారు. పెగల్ల పాడు, రాంపురం, కొత్త తండా, గ్రామపంచాయతీలలో 601 దరఖాస్తులను రైతుల నుండి సేకరించినట్లు తెలిపారు. నేటి నుండి ఈ నెల 13 వరకు అవగాహన సదస్సులు నిర్వహించబడునని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేకరించిన దరఖాస్తులను పరిశీలించి ,రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# చింతకుంట గ్రామంలో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

**ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన టీజేఎస్ పార్టీ నాయకులు**



**అశ్వాపురం, సూర్య (మేజర్న్యూస్) –** మండల పరిధి లోని మల్లెమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో చింతకుంట గ్రామంలో వలస ఆదివాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావుకి వినతి పత్రం అందజేశారు. అనంతరంఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుంచి ఎంక్వయిరీ లెటర్ వచ్చిందని సర్వే చేసి రిపోర్టు పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి, అశ్వాపురం మండలం పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు మేడేపల్లి రాజేష్, మర్రి మధుసూదన్ రెడ్డి, సుందర్ రావు, నాగమ్మ, మంగమ్మ, చింతగుంట గ్రామ ప్రజలు వసంత, వెంకటేశ్వర్లు, రాంబాబు, భద్రయ్య, స్వప్న, వెంకన్న, లింగమ్మ, ఉమా, విజయలక్ష్మి, సూరమ్మ, యశోద, రేణుక, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పట్టణపరిధిలో గల ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎస్సీ కాలనీలో పర్యటించిన ఆయన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఎస్సీ కాలనీలో మంచినీరు సదుపాయం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అదేవిధంగా పైపు లైన్ పేరుతో కాలనీలోని రోడ్లను త్రవ్వి పూడ్చకుండా ఉండటం మూలంగా కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోజుల తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుందన్నారు. కాలనీ వాసులు ఎవరైనా చనిపోతే పూడ్చి పెట్టడానికి స్మశానం కూడా లేకపోవడం దౌర్భాగ్యమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎర్రగుంట ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సాయి, జెట్టి నరసింహ రావు, సలవాడి ఎర్రయ్య, నిట్ట నర్సింహరావు, నక్క సత్యం, గుడివాడ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంటకు రాజధానిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉండాలి

**ప్రతి ఒక్కరిని పామాయిల్ సాగు చేసే విధంగా ప్రోత్సహించండి**

**వ్యవసాయ శాఖ అధికారులతో మంత్రి తుమ్మల**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత పెరుగుతున్న క్రమంలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆయిల్ఫామ్ పంట హబ్గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నడుం బిగించారు. మంగళవారం వ్యవసాయ అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు మెట్ట ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూల వాతావరణం ఉండటంతో, రైతులను ఆయిల్ ఫామ్ సాగు వైపు ప్రోత్సహించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైతుకు ఆయిల్ ఫామ్ మొక్కలు అందించండి అంటూ మంత్రి అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో సాగవుతున్న ఆయిల్ ఫామ్ పంటను చూసి రాష్ట్రం మొత్తం ఆశ్చర్యపోవాలనీ. ఇది కేవలం సాగు కాదు, భవిష్యత్తుకు రైతుకు స్థిర ఆదాయం పంటగా మారాలన్నారు. రైతులకు ఆయిల్ ఫామ్ యొక్క పంట గురించి వివరించాలని ముఖ్యంగా 25%–%30 ఏళ్ల జీవిత కాలం కలిగిన లాంగ్టర్మ్ పంట అని తెలియజేయాలని, ఇతర నూనె పంటల కంటే మూడు రెట్లు అధిక దిగుబడి,నీటి వినియోగం,వ్యవసాయ ఆదాయ స్థిరీకరణకు శ్రేష్ఠమైన మార్గం,ప్రభుత్వ ప్రోత్సాహం లాంటి ముఖ్యమైన విషయాలు తెలపాలన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్త డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – మండలపరిధిలో రూ 62 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన పలు సీసీ రోడ్లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం ప్రారంభించారు. ఘనాపురం, కొడవటంచ, జగ్గయ్య గూడెం, తూరుబాక, మామకన్ను, కాచనపల్లి, లక్ష్మీదేవిపల్లి, జగ్గుతండా గ్రామాలలో సిసి రోడ్లను ప్రారంభించారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలను ఆకస్మికంగా సందర్శించి సిబ్బందిని అక్కడి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మామకన్నులో జరిగే రెవిన్యూ సదస్సులో పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ తిరుమల,ఎంపిఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏవో వెంకటరమణ, పిఆర్‌డి ఈ రామనాథం ఏఈ వినీత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖదీర్, ముత్యమాచారి, ముత్తయ్య, బుచ్చయ్య,అశోక్,పద్మ తదితరులు పాల్గొన్నారు. పాయం పర్యటన నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గుండాల సీఐ రవీందర్, ఎస్సై సైదా రాహుఫ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

### డిఎస్పి చంద్రభాను



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని ఇల్లందు డిఎస్పి చంద్రబాను అన్నారు. మంగళవారం స్థానిక జగదంబ సెంటర్లో హెల్మెట్ లేకుండా తిరుగుతున్న వాహనదారులకు అవగాహన కల్పించారు. మనిషి ప్రాణాలు చాలా విలువైనయని, ద్విచక్ర వాహన చోదగుల పై వారి వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని కాబట్టి ఈ విషయాన్ని గ్రహించి హెల్మెట్ పెట్టుకుని ప్రయాణించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు వాహనాన్ని ఇవ్వొద్దని, అనుకోని విధంగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారి కడుపు కోత ను ఎవరు పూడ్చలేరన్నారు. అదేవిధంగా ప్రజలు సైబర్ మోసగాండ్ల వలలో పడవద్దని, మొబైల్లో మోసపూరిత లింకులను ఓపెన్ చేసి ఆర్థికంగా నష్టపోవద్దని ఆయన సూచించారు. గంజాయి, స్మగ్లింగ్, మాదకద్రవ్యాలు విక్రయించిన, వాడిన చట్టరీత్యా నేరమని, నేరగాండ్లు ఎవరికైనా కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోపంగా వస్తామని డిఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరెడ్డి, సూర్య పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కుంగ్ ఫు కరాటేలో జిల్లాకు 4 పతకాలు



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 1వ తేదీన ఖమ్మంలో జరిగిన జాతీయస్థాయి కుంగ్–ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో జిల్లాకు చెందిన పలువురు బాల ,బాలికల జాతీయ పోటీలలో పాల్గొని పలు కేటగిరీలో జరిగిన పోటీలలో వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులతో తలబడి అత్యంత ప్రతిభ కనబరిచి 4 పతకాలు గెలుపొందారని సీనియర్ కుంగ్ –ఫు కరాటే మాస్టర్ పి కాశీ హుస్సేన్ తెలిపారు. అండర్ 17 బాలుర "కటాస్ "విభాగంలో కె.లికిత్ చరణ్ బంగారు పతకం, అండర్ 14 బాలికల "కటస్ "విభాగంలో వి.సాయి శృతి కాంస్య పతకం సాధించారని తెలిపారు. అదేవిధంగా అండర్ 12 బాలికల "కటాస్" విభాగంలో వి.సంతోషి కాంస్య పతకం, అండర్ 10 బాలికల "కటాస్ "విభాగంలో వి.షణ్ముఖ వెండి పతకాన్ని గెలుపొందారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులు కుంగ్ –ఫు కరాటే శిక్షకురాలు పి.నీహారిక వద్ద శిక్షణ పొందారని పేర్కొన్నారు. పతకాలు గెలు పొందిన క్రీడాకారులను ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్నాగ సీతారాములు , సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, చైర్మన్ కె,మహీధర్ ,సీనియర్ కుంగ్ –ఫు కరాటే మాస్టర్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, సీనియర్ కుంగ్–ఫు కరాటే మాస్టర్ జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ , పలు క్రీడా సంఘాల ప్రతినిధులు ,కోచ్ లు సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

# ప్రజా పాలన కాదు నయవంచక పాలన

### గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో ఉన్నది ప్రజా పాలన కాదని నయవంచక పాలన అని తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని ప్రజా సమస్యలపై కలిసి వచ్చే పార్టీలతో ఐక్య కార్యాచరణ తీసుకొని పోరాటం చేయాలని టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కొడాలి శ్రీనివాస్, కనకమెడల హరి ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జ్ వట్టం నారాయణ దొర అన్నారు. సాయనపల్లి పంచాయతీ కేంద్రంలో మంగళవారం టిడిపి మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నది ప్రజా పాలన కాదని నయవంచక పాలన అని, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఘోరంగా మోసగించిందని విమర్శించారు. ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేకపోయిందని రైతుబంధు, రైతు భీమా లాంటి పథకాలను నిర్వీర్యం చేసే కుట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు.వానాకాలం సీజన్ మొదలై రైతులు దుక్కులు దున్నుతున్న రైతుబంధు ఇవ్వలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని మరింత బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్ష, కార్యదర్శులుగా తోలెం సాంబయ్య, ఇల్లందుల అప్పారావు ఉపాధ్యక్షులుగా ఇల్లందుల నరసింహులు, కార్యవర్గ సభ్యులుగా మొల్కం రామకృష్ణ, మొల్కం మధు, సోలం చొక్కా రావు, వాగబోయిన ఉషార్, కల్తీ జగ్గారావు కల్తీ బుచ్చయ్య మెస్సు నగేష్, చిడం రమేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, తాళ్లూరి చిట్టిబాబు, కాకర్ల సత్యనారాయణ, శేట్టం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిబిని అడ్డుకున్న సంజయ్ నగర్ వాసులు

### రోడ్డును యధావిధిగానే ఉంచాలని డిమాండ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్ ) –** గత 60 సంవత్సరాలుగా ప్రజలు నడుస్తున్న రోడ్డును తొలగించవద్దని ఇల్లందు మండల పరిధిలోని సంజయ్ నగర్ వాసులు అక్కడ పనిచేస్తున్న జెసిబి ని అడ్డుకున్నారు. స్థానిక జెకె కాలనీ లో గత 50 సంవత్సరాల నుండి ప్రజలు నడుస్తున్న రోడ్డును తొలగించే ప్రయత్నం చేస్తున్న అధికారులు వెంటనే విరమించుకొని రోడ్డును యధావిధిగా ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు గుండా సంజయ్ నగర్, ఇందిరానగర్, బాలాజీ నగర్ ప్రాంతాల ప్రజలు అనునిత్యం జెకె కాలనీ మెయిన్ రోడ్డు వైపుకు వెళుతుంటారు,అయితే 5 ఎకరాలు గల ఈ స్థలాన్ని ఈ మధ్యకాలంలో సింగరేణి సంస్థ ప్రభుత్వానికి అప్పగించగా ఈ స్థలంలో ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రిని నిర్మించడానికి ప్రణాళిక తయారు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించింది. స్థలంలో ఉన్న గృహ సముదాయాన్ని కూల్చివేసి సదరు కాంట్రాక్టర్ స్థలాన్ని చదును చేశారు. కాంట్రాక్టర్ హఠాత్తుగా ఆ దారిని మూసివేయడంతో ప్రజలు జెసిబి డ్రైవర్పై విరుచుకుపడ్డారు. అయితే ఆసుపత్రి నిర్మాణానికి తాము అడ్డు పడమని, రోడ్డును యధాతథంగా ఉంచి పనులు చేసుకోవచ్చని అన్నారు. మూడు గ్రామ పంచాయతీల ప్రజలు ఈ దారి గుండా వెళ్తుంటారని, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే ఈ దారిగుండానే వెళు ంటారని, ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే ఫైర్ ఇంజన్ కూడా ఈ దారి గుండానే వస్తుందని కాబట్టి నియోజకవర్గ ఎమ్మెల్యే, పరిస్థితిని అర్థం చేసుకొని రోడ్డును తొలగించవద్దని వారు కోరారు.

# నేటి నుండి ఈనెల 14 వరకు మెగా లోక్ అదాలత్

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** నేటి నుండి ఈనెల 14 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక అదాలత్ నిర్వహించబడునని టేకుల పల్లి ఎస్ఐ ఏ .రాజేందర్ మంగళవారం తెలిపారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గొడవలు వద్దు, రాజీలు ముద్దు,వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయిఅని అన్నారు. ఒక వేల ఇంతటితో కలిసుంటాము అని ,ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి అన్నారు. మీరే తేల్చు కో%శీ%డి వివాదాలు కావాలా, రాజీలు కావాలా,మీ ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఈనెల 4 తేదీ. నుండి 14 వరకు ఇల్లందు కోర్టులోమెగా లోక్ అదాలత్ ఉంది. కాబట్టిమీ పై కాని, మీకు తెలిసిన వాళ్ల పై గాని ఏమైనా కేసులు ఉంటే వాటిని కాంప్రమైజ్ (రాజీ) చేసుకొని ,కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయ బడునని తెలిపారు.యాక్సిడెంట్ కేసులు,కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగ తనం కేసులు, మరియు ఇతర రాజీ పడ దగు కేసులు, మొదలైనవిఈ మెగా లోకదాలత్ లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చు, కాబట్టి ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తుడు (ఇంజురి అయినవారు) తమ ఆధార్ కార్డు తీసుకుని ఇల్లందు కోర్ట్ కు హాజరు కావాలన్నారు.

# పాలిటెక్నిక్ ప్రవేశాలకు ఆహ్వానం పలికిన సింగరేణి యాజమాన్యం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్‌ను దేశంలోనే అత్యుత్తమంగా అభివృద్ధి చేస్తున్నామని యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. మే 24వ తేది పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్) ఫలితాలు ప్రకటించబడ్డాయి. అందులో ఉతిర్ణత సాధించిన విద్యార్థులకు సింగరేణి సంస్థ గొప్ప సదావకాశాన్ని కల్పించింది. సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ ను సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, చుట్టుపక్కల నివాసితుల పిల్లలకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించాలనే గొప్ప లక్ష్యంతో సంక్షేమ చర్యలో భాగంగా పాలిటెక్నిక్ ను స్థాపించడం జరిగింది. సంస్థ కోల్ బెల్ట్ ప్రాంతంలో సాంకేతికంగా నైపుణ్యం కలిగిన వ్యక్తులను తయారు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్య తీవ్రతను తగ్గించాలి అనే సంకల్పంతో సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నారు. అర్హత కలిగిన అభ్యర్థుల కోసం ఈనెల 3వ తేది నుండి 2025–26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు యాజమాన్యం ప్రకటించింది. కోర్స్ ల వారిగా ఉన్న సీట్లు మైనింగ్ లో (30 సీట్లు ), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లో (30 సీట్లు), మెకానికల్ లో (30 సీట్లు), కంప్యూటర్ సైన్స్ లో (30 సీట్లు) వంటి వివిధ డిప్లొమా కోర్స్ లకు దరఖాస్తులను ఆహ్వానించింది. పాలీసెట్, ఎన్సీసీ, స్పోర్ట్స్, శారీరకంగా వికలాంగుల (పీహెచ్సి) కోటాలతో సహా అన్ని కోర్సుల ప్రవేశ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపింది. పాలీసెట్–2025 ఆధారిత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు (ఫేజ్–1, ఫేజ్–2) కళాశాల వెబ్‌సైట్ ద్వారా స్వీకరించబడతాయని తెలిపారు.

# బడి బాట స్వచంద ప్రచార బైక్ యాత్ర ప్రారంభం

**–ఉదారతను చాటుతున్న ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు దంతాల**

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ జూన్ 3 :**



మండల పరిది చెన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతాల సుధాకర్ చేపట్టిన బడిబాట ప్రచార బైక్ యాత్ర ను ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సామినేని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గత 4 సంవతరములనుండి బడి బాట బైక్ యాత్ర ను చేస్తున్నానని దీని ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పెంచడమే అని, తల్లిదండ్రులను కలసి ప్రభుత్వం అందించే సౌకర్యాలు తెలియజేసి మైక్ ద్వారా కరపత్రాల ద్వారా ప్రచారం చేసి ,ఆట పాటలతో కూడిన ఒత్తిడి లేని గుణాత్మక విద్య కేవలం ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని కాబట్టి మీ పిల్లలను మీ ఊరి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి అని కోరుతున్నామని తెలిపారుఅసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ స్వచంద గా ఈ బడి బాట ప్రచార యాత్ర చేస్తున్న సుధాకర్ ను అభినందించి పిల్లందరూ మీ ఊరి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందని తెలుపుతూ సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం విద్యాశాఖాధికారిని పి నివేదిత, కల్లూరు మండల పి ఆర్ టి యు అధ్యక్షులు పాకాల రమేష్,మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# JEE అడ్వాన్స్ IIT ఫలితాల్లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన లింగాల ఆదర్శ్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



JEE అడ్వాన్స్ ఐఐటీ ఫలితాలలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ కుమారుడు లింగాల ఆదర్శ్ ఆల్ ఇండియా ఎస్ సి కేటగిరిలో 2472 ర్యాంకు సాధించాడు ఈ సందర్భంగా న్యూ విజన్ కాలేజీ చైర్మన్ సిహెచ్ GK ప్రసాద్ మరియు పలువురు ప్రముఖులు బంధుమిత్రులు ఆదర్శ్ కు అభినందనలు తెలియజేశారు

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెవ్యవసాయ శాఖ, రాజేంద్ర నగర్ వ్యవసాయ విద్యాలయం సంయుక్తంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం పెనుబల్లి రైతు వేదిక నందు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యమానికి కల్లూరు మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డబ్లయూ జి ఎల్ 44 వరి రకం మినీ కిట్, ఎం జి జి 385రకం మినీ కిట్ లను పంపిణి చేశారు. నాణ్యమైన విత్తనాలను ఎవరికి వారు తయారు చేసుకుని విత్తనాల విషయంలో స్వయం ప్రతిపత్తి సాధించాలని మిగతా వారికి విత్తనాలు పంచాలని రాజపోయిన కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్ ప్రసాద్ రాజు, పంది వెంకటేశ్వరరావు, చీకటి రామారావు, మేకతోటి కాంతయ్య, మాలోతు రాధాకృష్ణ, గోగినేని రమేష్, మోం ంపూడి బాబురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు కే నరేష్, లక్ష్మీ భవాని, జి నాగరాజు, కుమారి షర్మిల, ఎన్ ఎస్ వి సమంత, హర్ష నందిని, సిహెచ్ బుచ్చిబాబు, స్థానిక రైతు సోదరులు పాల్గొన్నారు.

# మహోన్నత ఆశయంతో ఇందిరా డెయిరీ ఏర్పాటు...

**ఖమ్మం/మధిర,సూర్య రూరల్ న్యూస్**





మధిర నియోజకవర్గంలో గొప్ప ఆశయంతో చేపట్టిన కార్యక్రమం ఇందిరా డెయిరీ అని, అధికారులు మనస్ఫూర్తిగా పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ తో కలిసి, డిఆర్డీవో, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ పథకంలో ప్రతి లబ్ధిదారునికి రెండు గేదెలు అందజేయాలని, సభ్యులు ఎటువంటి కాంట్రిబ్యూషన్ చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. కాంట్రిబ్యూషన్ కు సంబంధించి సభ్యులకు అధికారులు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరా డెయిరీ సభ్యులకు భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని, అసలు గేదెలు లేనివారికి ఈ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. రానున్న ఐదు నెలల లోపు నియోజకవర్గ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో ఇందిరా డెయిరీ పథకం ప్రారంభం కావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనులు వేగవంతం చేసేందుకు గేదెల కొనుగోలుకు పెద్ద సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముజిమిల్ ఖాన్ ను ఆదేశించారు. గేదెల కొనుగోలు బృందంలో తప్పనిసరిగా ఒక విజిలెన్స్ అధికారి ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఉన్న గేదెలు, కొత్తగా రాబోతున్న గేదెలు వాటికి అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాల సమీక్ష నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గడ్డి అవసరం ఉన్న నేపథ్యంలో నిరుద్యోగులకు గడ్డి సరఫరాకు అవసరమైన అన్ని సహాయ చర్యలు చేపట్టి వారికి ఉపాధి తో పాటు పెద్ద సంఖ్యలో వస్తున్న గేదెలకు గడ్డిని సకాలంలో అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పథకం పకడ్బందీగా చేపట్టి పటిష్ట కార్యాచరణ తో ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డివిహెచ్ఓ శ్రీనివాస రావు, డీఏఓ పుల్లయ్య, డిబిసిడిఓ జ్యోతి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# నా బిడ్డ పరిస్థితి ఏంటి ... తల్లి ఆవేదన

**– మాకు మీకు ఎటువంటి సంబంధం లేదు అని ఆదేశించిన డాక్టర్, -తప్పుడు రిపోర్టుపై కలెక్టర్‌కు ఫిర్యాదు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**





మే 19న ఆరోగ్య పరీక్ష కోసం లలిత కుమారి ఆసుపత్రికి వచ్చిన ఆరు నెలల గర్భవతి పందూరి అనూష ను టెస్టుల కోసం స్కానింగ్ సెంటర్ కు పంపిన విషయం తెలిసిందే.. ఈ నేపద్యంలో టెస్టులు జరిపిన అల్ఫాస్కానింగ్ సెంటర్ నిర్వాహకులు ఆమెకు వేరే మహిళ 9 నెలల గర్భవతి రిపోర్టు ఇవ్వటంతో పేరు చూడకుండా డాక్టర్ మందులు రాశారు.. ఆ మందులు వాడుతున్న అనూషకు తరచూ కడుపునొప్పి వస్తుంది.. ఇదేమని రిపోర్ట్ పరిశీలిస్తే తనకు వేరే వాళ్ళ రిపోర్టు వచ్చినట్లుగా గ్రహించి ఆందోళనతో ఆసుపత్రికి చేరుకున్నారు.. ఈ సంఘటన చినికి చినికి గొడవకు దారితీసింది.. రిపోర్టు మారిన విషయం బయటకు పొక్కడంతో ఆగ్రహంతో ఉన్న డాక్టర్ మళ్లీనా వద్దకు రావద్దని , మీకు మాకు ఎటువంటి సంబంధం లేదని ఆమెను హెచ్చరించారు.. ఈ తతంగం మొత్తం పత్రికల్లో రావడంతో డిప్యూటీ డి. ఎం అండ్ హెచ్ ఓ సీతారాం విచారణ జరిపి స్కానింగ్ సెంటర్ వాళ్ళను సున్నితంగా మందలించి వెళ్లారు.. ఈ నేపథ్యంలో అటు డాక్టర్ పట్టించుకో పోగా.. ఇటు స్కానింగ్ సెంటర్ నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఆందోళనకు గురైన అనూష మంగళవారం కలెక్ట ర్ , డిఎం అండ్ హెచ్ ఓ కళావతి భాయ్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుప్రతులు పత్రికలకు విడుదల చేశారు. వెంటనే విచారణ జరిపి డాక్టర్ తో సహా స్కానింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎట్టకేలకు మండల కేంద్రానికి వచ్చిన ఆర్టీసీ బస్సు......

**-తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో బస్సు సౌకర్యం.....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**




తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం నుండి చింతకాని వరకు బస్సు సౌకర్యాన్ని కల్పించారు. మండల అభివృద్ధి కార్యక్రమాల పర్యటనలో భాగంగా చింతకాని మండల కేంద్రంలో సోమవారం చింతకాని గ్రామస్తులు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న వెంటనే భట్టి విక్రమార్క ఆర్టీసీ డిఎం దినేష్ కి ఫోన్ చేసి సమస్యను పరిష్కరించి బస్సు సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వినియోగించుకోవాలని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడిపల్లి భాస్కరరావు ఆత్మ కమిటీ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు కాంగ్రెస్ నాయకులు మజ్జిద్ బందెల నాగార్జున్ కన్నెబోయిన గోపి దేవాలయం కమిటీ చైర్మన్ ఎడ్లపల్లి శ్రీనివాసరావు ఓర్సు వీరభద్రం ఎస్కే కాసిం సిపిఐ నాయకులు జమ్మల జితేందర్ రెడ్డి మండల సిపిఐ కార్యదర్శి పి మల్లికార్జున రావు యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ ఆలస్యం శంకరరావు పాపినేని అవినాష్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం రూపకల్పన.....



## –డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క





**ఖమ్మం బ్యూరో /ఎర్రుపాలెం మేజర్ న్యూస్**

దేశానికే తలమానికంగా భూ భారతి రెవెన్యూ చట్టాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించిందని, పేద ప్రజలకు చుట్టంగా భూ భారతి చట్టం పనిచేస్తుందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే, రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు.లిడిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నక్షాలు లేకుండా మన రాష్ట్రంలో 413 గ్రామాలలో దశాబ్దాల కాలంగా పాలన సాగుతోందని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కష్టాలు పడుతున్నారని, భూ భారతి చట్టం ద్వారా 413 గ్రామాల ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు సర్వే చేయించి సరిహద్దు లను నిర్ణయించి ఇబ్బందులు లేకుండా చేయాలని పైలెట్ ప్రాజెక్టు క్రింద ములుగుమాడు గ్రామాన్ని ఎంపిక చేసామని తెలిపారు.దేశ చరిత్రలో చాలా అరుదుగా భూ భారతి వంటి అద్భుతమైన చట్టాలు వస్తాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తెలంగాణ టెనెన్సీ యాక్ట్ 1950 ద్వారా పేదలకు భూ హక్కులను కల్పించామని , 1971 ఆర్.ఓ.ఆర్. చట్టం, 1973 భూ సంస్కరణల కారణంగా రైతులకు చాలా మేలు జరిగిందని, ఈ చట్టాల కారణంగా భూమి లేని నిరుపేదలకు మిగులు భూమి పంపిణీ చేసి వారికి గౌరవం కల్పించామని అన్నారు. 2020 సంవత్సరంలో వచ్చిన ధరణి చట్టం వల్ల అనేక సమస్యలు వచ్చాయని, భూమి హక్కులు లేకపోయినా అదనంగా పాస్ పుస్తకాలు అందించడం, గత చట్టాల వల్ల వచ్చిన భూ హక్కులను కాల రాస్తూ మరొకరి పేరు మీద భూములు ఎక్కించడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నం అయ్యాయని అన్నారు. మార్పులు, చేర్పులు చేసేందుకు రెవెన్యూ వ్యవస్థలో ఎటువంటి అవకాశం లేకుండా గత ప్రభుత్వం చట్టం తీసుకుని వచ్చిందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఉపయోగ పడే విధంగా అందరి సలహాలు స్వీకరించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. గతంలో భూమి సుంకం చెల్లించే సమయంలో రైతులు తమ పేరిట భూములు ఉన్నాయని వివరాలను చెక్ చేసుకునే సౌలభ్యం ఉండేదని, ధరణి చట్టం వల్ల అటువంటి అవకాశం లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూమి అమ్మకాల, కొనుగోలు వివరాలను అప్ డేట్ చేస్తూ, భూ రికార్డులను మాన్యువల్ గా రాసి పంచాయతీ కార్యాలయంలో అతికించడం జరుగుతుందని అన్నారు.భూ సంస్కరణల కారణంగా రాష్ట్రంలో దాదాపు 26 లక్షల ఎకరాలు పేదలకు అసైన్డ్ చేస్తూ పంపిణీ చేయడం జరిగిందని, ధరణి లో ఇట్టి భూములను పార్ట్ బీ లో పెట్టి ప్రజలకు ఇబ్బందులకు గురి చేశారని, అర్హులైన వారికి భూ భారతి చట్టం ద్వారా పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. భవిష్యత్తులో అసెంబ్లీ సెగ్మెంట్ వారిగా అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి మిగులు భూములను ఇంటి పట్టాల పంపిణీ, భూ పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశ పెడ్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ అధికారుల దగ్గరే పరిష్కరించుకునేలా అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పట్టాపాస్ పుస్తకాలలో ఉన్న తప్పుల కారణంగా రైతులు చాలా ఆందోళనకు గురవుతున్నారని, గ్రామంలో ఉన్న తక్కువ విస్తీర్ణం భూమికి కూడా కొన్ని చోట్ల పట్టాలలో వేల ఎకరాలు ఉన్నట్లు ఉందని, దీనివల్ల ప్రభుత్వంపై కూడా భారం పడుతుందని మంత్రి తెలిపారు. భూముల ధరలు పెరిగిపోవడం వల్ల అన్నదమ్ములు, స్నేహితుల మధ్య కూడా గొడవలు జరిగి హత్యల వరకు దారి తీస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, మన శక్తి మేరకు వేగవంతంగా సర్వే చేసి నిఖార్సైన రికార్డులు తయారు చేస్తామని అన్నారు.దేశంలో శాంతి భద్రతలు మన తెలంగాణ రాష్ట్రంలోనే అద్భుతంగా ఉన్నాయని, ప్రజా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులను సాధించిందని, ప్రపంచ దేశాలతో తెలంగాణ పోటీ పడుతుందని మంత్రి అన్నారు. భూముల రికార్డులు సక్రమంగా నిర్వహించేందుకు రైతులు, భూ యాజమానుల నుంచి టోకెన్ అమౌంట్ సేకరించాలని మంత్రి సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసమే భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఒకే సంవత్సరంలో 36 వేల కోట్ల రూపాయలను నేరుగా అందించామని తెలిపారు. నాట్లకు ముందే రైతు భరోసా పథకం నిధులు ప్రభుత్వం జమ చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత క్రింద ప్రభుత్వం 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేసిందని, వీటిని గుడిసెలలో ఉండే పేదలను ఎంపిక చేసి అమలు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక అనర్హుడికి ఇండ్లు కేటాయించినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని మంత్రి స్పష్టం చేశారు. రోడ్లు విశాలంగా ఉంటే ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, రోడ్డు విస్తరణ కోసం ప్రజలు ముందుకు రావాలని మంత్రి తెలిపారు. దేశానికే తలమానికంగా భూ భారతి చట్టం మన జిల్లాలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అభిలాష మేరకు ప్రభుత్వం పాలన అందించాలనే లక్ష్యంతో, గత పాలకులు ప్రజలపై రుద్దిన ధరణి చట్టం వల్ల రైతులు, ఆసాములు పడిన ఇబ్బందులు తొలగించాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం 18 రాష్ట్రాల్లోని రెవెన్యూ చట్టాలను స్టడీ చేసి భూ భారతి చట్టం ఏప్రిల్ 14 న ప్రవేశ పెట్టిందని అన్నారు.భూ భారతి చట్టం అమలు ప్రజలపై ఎటువంటి ప్రభావం ఉంటుందో గమనించాలని ముందస్తుగా నాలుగు మండలాలను, రెండో విడతలో ప్రతి జిల్లాలో ఒక మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ అధ్యక్షతన రెవెన్యూ బృందం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు.ప్రజల నుంచి ఒక రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా వారికి ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని, పేదలకు చుట్టంగా భూ భారతి చట్టం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఆగస్టు 15 నాటికి ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రజలకు భద్రత కల్పిస్తామని అన్నారు. రాష్ట్రంలోని 413 గ్రామాలలో సరైన భూ రికార్డులు, నక్షాలు లేవని, వీటిలో 5 గ్రామాలను పైలట్ ప్రాజెక్ట్ క్రింద చేపట్టి దేశంలోని 5 ప్రముఖ సంస్థల ద్వారా సర్వే చేస్తున్నామని, వీటిలో ములుగుమాడు గ్రామం కూడా ఉందని అన్నారు. డ్రోన్, డిజిపిఎస్ వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి కొలతలలో ఎటువంటి పొరపాటు లేకుండా పకడ్బందీగా నక్షా తయారు చేస్తామని అన్నారు.



భూ హక్కులకు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న గతంలో సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని, నేడు రెవెన్యూ కోర్టుల ద్వారా అధికారుల వద్ద వాటికి పరిష్కారం లభిస్తుందని అన్నారు. గతంలో ఇందిరమ్మ ప్రభుత్వం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు వరకు పేదలకు పంచిందని, అటువంటి భూములను ధరణితో పేరుతో లక్షలాది ఎకరాలను తారుమూరు చేశారని, వీటిలో జరిగిన అక్రమాలను కూడా ప్రత్యేకంగా పరిశీలిస్తామని, అసైన్డ్ భూ హక్కుదారులకు కూడా పూర్తి హక్కులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రైవేట్ వ్యవస్థలో మొదటి విడత క్రింద రాష్ట్రంలో 6 వేల మంది సర్వేయర్లకు శిక్షణ అందించి వారికి లైసెన్స్ జారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామంలో ఒక రెవెన్యూ అధికారి ఉండే విధంగా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని, మొదటి విడతగా రాష్ట్ర వ్యాప్తంగా 3 వేల 556 మంది రెవెన్యూ అధికారులను రాబోయే నాలుగు రోజులలో నియమిస్తున్నట్లు మంత్రి తెలిపారు.లిసీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ భూముల సర్వే చివరి సారిగా 1950 లలో కొంతమేర జరిగిందని, అనంతరం చిన్న కుటుంబాలు ఏర్పడి నప్పటికీ చాలా కాలం వరకు సర్వే జరగలేదని అన్నారు. భూముల సర్వే నెంబర్లలో రెండు కోట్ల వరకు సబ్ డివిజన్లు ఉంటే, 40 లక్షల వరకు మాత్రమే మ్యాప్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విలేజ్ మ్యాప్ లేని 413 గ్రామాల్లో నూతనంగా సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ములుగుమాడు గ్రామం నుంచి సర్వే ప్రారంభమవుతుందని కమీషనర్ తెలిపారు. డ్రోన్, డిజిపిఎస్ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే చేస్తామని, దీని వల్ల ఖచ్చితమైన భూ కొలతలు తీసుకోవచ్చని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ఇక నుంచి భూముల క్రయ, విక్రయాలకు తప్పనిసరిగా మ్యాప్ జత చేయాలని, దీని కోసం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా లైసెన్స్ ప్రైవేటు సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించామని సిసిఎల్ఏ కమీషనర్ తెలిపారు. ప్రభుత్వమే సర్వే చేయకుండా భూ యాజమాన్యులు కూడా ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్ల ద్వారా సర్వే చేయించి ప్రభుత్వ వెబ్ సైట్ లో నమోదు చేసి అనుమతి తీసుకుంటే భూ సర్వే క్రింద నమోదు అవుతుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ముగిసిన తర్వాత ఈ ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ములుగుమాడు గ్రామంలో ఉన్న ప్రతి ఇంచు భూమికి సర్వే చేసి పట్టా పాస్ పుస్తకంతో పాటు మ్యాప్ కూడా భూ హక్కు దారులకు అందిస్తామని అన్నారు. పారదర్శకంగా సర్వే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని ఆగస్టు 15 నాటికి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.లిసర్వే సెటిల్మెంట్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో చేపట్టే పైలెట్ సర్వే కార్యక్రమం చాలా కీలకమైందని, ఇందులో వచ్చే ఫలితాలను ఆధారం చేసుకుని రాష్ట్ర వ్యాప్తంగా దీనిని అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ములుగుమాడు గ్రామంలో కనీసం 4 నెలల పాటు ఈ సర్వే జరుగుతుందని, గ్రామ పెద్దలు సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పూర్తిగా సహకరించాలని కోరారు.లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలు లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సుల కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ములుగుమాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద సర్వే కార్యక్రమం చేపట్టామని కలెక్టర్ తెలిపారు.భూములు సర్వే చేసిన తర్వాతే యాజమాన్య హక్కులు స్పష్టంగా తెలుస్తాయని, భూమి పంచుకునే సమయంలో సర్వే చేసుకోని కారణంగా పట్టాలో ఒక భూమి ఉంటే మనకు కబ్జాలో మరో భూమి ఉంటుందని, నక్షాలు లేని ములుగుమాడు గ్రామంలో సర్వే చేయాల్సిన అవసరం ఉందని గమనించి ఈ ప్రక్రియ చేపట్టామని అన్నారు.భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్ళీ ప్రవేశ పెట్టిందని అన్నారు. గతంలో జరిగిన సర్వే ఆధారంగా భూ రికార్డులు ఉన్నాయని ప్రస్తుతం ములుగు మాడు గ్రామంలో సర్వే పైలట్ ప్రాజెక్ట్ చేస్తున్నామని, ఆదునిక సాంకేతికత డిజిపిఎస్ వ్యవస్థ, డ్రోన్ లను వినియోగిస్తూ భూముల వివరాలు స్పష్టంగా నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లా అండ్ సర్వే జాయింట్ డైరెక్టర్ ప్రసన్నలక్ష్మి,ఆర్డీవో నరసింహారావు,వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, గంటా శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, జిల్లా యువజన యూత్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ,జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,శీలం శ్రీనివాస రెడ్డి, కంచర్ల వెంకట నరసయ్య, షేక్ ఇస్మాయిల్, పంబి.శివ, పూర్ణ చంద్ర రెడ్డి, సూరపనేని రామకోటయ్య, కడియం శ్రీనివాసరావు,మల్లెల లక్ష్మణరావు, తాసిల్దార్ మన్నె ఉషా శారద,ఎంపీడీవో బి సురేందర్,వివిధ హెూదాలలో ఉన్న జిల్లా రెవెన్యూ,పోలీస్ అధికారులు, మండల నాయకులు, వివిధ గ్రామాల గ్రామాల రైతులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 04 జూన్ 2025

# విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు.....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విపత్తు సమయంలో నష్టాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ (డిడిఎంపి) సమావేశంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ఎన్డిఆర్ఎఫ్ బృందంతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను ఎంపీడీఓలు మండలాల వారీగా, పట్టణాలు, నగరాలలో మున్సిపల్ కమీషనర్లు గుర్తించి అక్కడ ప్రస్తుత క్షేత్ర స్థాయి పరిస్థితులు పరిశీలించి రిపోర్ట్ అందించాలని తెలిపారు. జూన్ 15 నుంచి మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, నదీ ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. వర్షాల ఉధృతి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రమాద హెచ్చరికలు జారీ చేయాలని అన్నారు.వరద ఉధృతి మేరకు ముఖ్య ప్రణాళిక అధికారి ఇచ్చే హెచ్చరిక ప్రకారం ప్రభావిత మయ్యే సంబంధిత ప్రాంతాల అధికారులు అప్రమత్తం కావాలని, లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు పకడ్బందీ వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాద హెచ్చరికలు ఎప్పటికప్పుడు గ్రామ స్థాయికి చేరుకోవాలని, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆపద మిత్రలు గ్రామ గ్రూపులలో ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో 300 మంది ఆపద మిత్రలకు విపత్తు నిర్వహణ నిమిత్తం 12 రోజుల పాటు శిక్షణ అందించామని, వీరి సహకారంతో ప్రజలకు సహాయ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో విపత్తు నిర్వహణ మేనేజ్మెంట్ ప్రణాళిక రూపకల్పనపై ఆపద మిత్రలు, అంగన్వాడి, ఆశా, పంచాయతి కార్యదర్శి, విద్యుత్, నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయ సమావేశం గురువారం నాడు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నాడు గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, కూలిపోవడానికి దగ్గరగా ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన బాత్ రూమ్ మరమ్మత్తులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు అవసరం ఉంటే కలెక్టరేట్ ద్వారా కాంటాక్ట్ చేయడం జరుగుతుందని, వరదల పరిస్థితులను కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలం వారీగా గజ ఈత గాళ్లను మత్స్యశాఖ అధికారి గుర్తించాలని, ఆ వివరాలను గ్రామ స్థాయికి వాట్సాప్ గ్రూపుల ద్వారా చేర వేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పట్టణ పరిధిలో మున్సిపాలిటీలు విపత్తు నిర్వహణకు అవసరమైన బోటు, ఇతర సేఫ్టీ పరికరాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ శాఖకు అవసరమైన పరికరాలు ముందస్తుగానే పెట్టుకోవాలని, వైద్య శాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి వరదల సమయంలో ఎటువంటి అంతరాయాలు వస్తాయో, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. జూన్ 15 నుంచి జిల్లాలో నీటి వనరుల స్థితిగతుల వివరాలు కూడా ఎప్పటి కప్పుడు అందించాలని, చెరువులకు అవసరమైన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విపత్తులను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి అధికారి హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన శాఖ పరిధిలో సిబ్బంది హెడ్ క్వార్టర్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వల్నరబుల్ ప్రాంతాల్లోనీ ఇండ్లకు ముందస్తుగా జిప్ లాక్ బ్యాగ్ అందించి ముఖ్యమైన సర్టిఫికెట్, కాగితాలు, డబ్బులు, నగలు అందులో భద్రపర్చుకొనే విధంగా తెలియజేయాలని అన్నారు.ప్రతి ఆపద మిత్రకు అవసరమైన సేఫ్టీ లైఫ్ జాకెట్ అందుబాటులో పెట్టాలని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో ఉపయోగపడే విధంగా అవసరమైన లైఫ్ జాకెట్ స్టాక్ ఏర్పాటు చేసుకోవాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు 24 గంటల పాటు కంట్రోల్ రూమ్ పని చేయాలని, 1077 నెంబర్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, కంట్రోల్ రూమ్ లో పనిచేసే సిబ్బందికి షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలకు తక్షణ స్పందన, సహాయం రెవిన్యూ శాఖ నుంచి వస్తుందని,అత్యవసర ఎమర్జెన్సీ పరిస్థితులలో ప్రజల ప్రాణాల సంరక్షణకు పోలీసు అధికారులు సైతం పూర్తి స్థాయిలో కృషి చేస్తారని అన్నారు. పోలీస్ అధికారులు ఇతర శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదల, ఇతర విపత్తుల సమయంలో నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సమయంలో తప్పుడు కమ్యూనికేషన్ జరగకుండా జాగ్రత్త వహించాలని, లోతట్టు ప్రాంతాల్లో ఎంత మంది ప్రజలు నివసిస్తున్నారు ముందుగా గుర్తించాలని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 12 డివిజన్ లను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి అక్కడ నష్ట నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి వార్డు లో 20 మంది వాలంటీర్లను గుర్తించి విపత్తు నిర్వహణ శిక్షణ అందించామని అన్నారు.

రిలీఫ్ సెంటర్లను గుర్తించి అక్కడ అవసరమైన మౌళిక పరిస్థితులు కల్పిస్తున్నామని, డివిజన్ వారీగా అందుబాటులో ఉన్న గజ ఈతగాళ్ల జాబితా సిద్ధం చేస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు. నగరంలో ప్రమాదంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ల తొలగింపుకు చర్యలు చేపట్టామని అన్నారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గురువారం మండల/ మున్సిపాలిటీ స్థాయిలో నిర్వహించే సమావేశంలో వల్నరబుల్ గ్రామాల సంఖ్య ఆధారంగా అవసరమైన లైఫ్ జాకెట్ వివరాలు, ప్రతి మండలంలో ఏర్పాటు చేసే రిలీఫ్ సెంటర్ జాబితా వివరాలను అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వల్నరబుల్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, పశువులకు సంబంధించి కూడా వల్నరబుల్ ప్రాంతాలను గుర్తించి వాటిని సురక్షితంగా తరలించేందుకు గల అవకాశాలపై రిపోర్ట్ తయారు చేయాలని అన్నారు. విపత్తు సమయంలో ఎలా వ్యవహరించా , ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి, విపత్తు జరిగినప్పుడు ఎలా రెస్పాండ్ కావాలి అనే విషయమై ముందస్తుగా కొన్ని ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు, సంబంధిత అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు, అలాగే విపత్తు సమయంలో తాము ఎలా సహాయ పడతామో అనే అంశాలపై ఎన్డిఆర్ఎఫ్ బృందం ఇన్స్ పెక్టర్ గౌతమ్ కుమార్ వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ , జడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఎన్డిఆర్ఎఫ్ బృందం ఏ.ఎస్.ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్స్ జగదీష్, సురేష్ కుమార్, కానిస్టేబుల్స్ రియాజుద్దీన్ , కె.జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.









# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి:అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కులమ తాలకు అతీతంగా పరస్పరం మతాలను గౌరవించుకుంటూ.. ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని అడిషనల్ డీసీపీ లా%డ %ఆర్డర్ ప్రసాదరావు సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నగరంలోన సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పీస్ కమిటీ సభ్యులతో మంగళవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన జిల్లాలో ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెలగాలని విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని అందరూ గౌరవిస్తూ.. సంప్రదాయలనుపాటించాలని అన్నారు. త్యాగానికి ప్రతీకగా ముస్లిం సోదరులు జరుపుకొనే బక్రీద్ పర్వదినం కోసం పోలీస్ అధికారులు అన్ని భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని ఎలాంటి అవాంఛనీయ ఘనటలు, అసౌకర్యం కలగకుండా ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులతో సహకరించాలని తెలిపారు. ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొనే సామూహిక కార్యక్రమాల సమయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణా నివారించడానికి 7 ప్రత్యేక చెక్ పోస్టులు మరియు హోల్డింగ్ పాయింట్స్ లు ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.

పాడి ఆవులను, లేగా దూడలను క్రయవిక్రయాలు జరప రాదని పేర్కొన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసిన, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో ఏసీపీ రమణమూర్తి, సిఐలు కరుణకర్, బాల కృష్ణ, మోహన్ బాబు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన భూ భారతి రెవిన్యూ సదస్సులు

## –తొలిరోజు రైతుల నుంచి 83 దరఖాస్తుల స్వీకరణ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**

మండల రెవెన్యూ అధికారులు మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సులను మండలంలోని నల్లబండబోడు, కొమ్ముగూడెం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు. అధికారులు మండల వ్యాప్తంగా ఉన్న 24 గ్రామపంచాయతీలో ఈనెల 3 నుంచి 20వ తేదీ వరకు నిర్ణయించబడిన తేదీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. కొమ్ముగూడెం గ్రామంలో మండల తహశీల్దార్ టి శ్రీనివాస్, నల్ల బండ బోడు గ్రామంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్(ఆర్ ఐ)సిహెచ్ ఆదినారాయణ సదస్సుల్లో పాల్గొన్నారు. తొలి రోజు సదస్సులో కొమ్ముగూడెం గ్రామప ంచాయతీ పరిధిలోని రైతుల నుంచి 53 దరఖాస్తులను, నల్లబండబోడు గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల నుంచి 30 దరఖాస్తులు స్వీకరించామని తహశీల్దార్ టి శ్రీనివాస్ తెలిపారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల వద్ద నుంచి తీసుకున్న దరఖాస్తులను పరిశీలిస్తామని



పేర్కొన్నారు. బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సులు కరివారి గూ డెం, గాంధీనగర్ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**ఇల్లందు, సూర్య ( మేజర్ న్యూస్)**

మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలను ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్ నాయక్ ,భారత రాష్ట్ర సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ ల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహబూబాబాద్ రోడ్డు వద్ద గల సువర్చల సహిత అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో తన్నీరు హరీష్ రావు పేరు మీద ప్రత్యేక అర్చన నిర్వహించి వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించి భవిష్యత్తులో వారు మరిన్ని పదవులు అధిరోహించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అండగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జగదాంబ సెంటర్ లో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు, ఎస్ రంగనాథ్ ,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, మునిగంటి శివ, కడంగంచి వీరస్వామి, ఎస్.కె చాంద్ పాషా, లలిత్



కుమార్ పాసి, రామ్ లాల్ పాసి, అజ్మీర నరేష్, గుగులోతు సోమన్న, భూక్య నందు, బోడ రమేష్, గుగులోత్ శ్రీనివాసు, మాలోత్ రాము, అజ్మీర రాందాస్, భూక్య శ్రీను, ధరావత్ రమేష్, నెమలి నిఖిల్, ములు గుండు ఉపేందర్, ఈదుల ముత్తయ్య, బజారుసత్యనారాయణ, వార రమేష్,ఎస్.కె ఇమ్రాన్, పూర్ణాచారి, వీర బాబు,చిన్నారి, పాల్గొన్నారు.

# ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి

## వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కమిషనర్ పర్యటన

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నగరంలోని పలు డివిజన్లలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని శు భ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణంగా మార్చే దిశగా ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకోవాలనిఅన్నారు. పర్యటనలో భాగంగా కమిషనర్ డ్రై క్లీనింగ్, బుష్ కట్టింగ్, ఓపెన్ ప్లాట్ క్లీనింగ్, మరియు దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ప్రజలు నివసించే ప్రాంతాల్లో దోమల పెరుగుదల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడ నీరు నిలిచే అవకాశమున్నా వెంటనే తొలగించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలనే విజ్ఞప్తి కూడా చేశారు. ఎక్కడ. నీళ్ల ఆగేలా ఉన్నా అక్కడ దోమల చేరకుండా చర్యలు చేపట్టాలని అన్నారు ఈ క్రమంలో 13వ, 21వ, 37వ 50వ డివిజన్లలో ప్రత్యేకంగా 20 మంది వర్కర్లతో గ్యాంగ్ వర్క్ ఏర్పాటు చేసి ఈ బృందాలకు ఒక ట్రాక్టర్, ఒక జెసిపి అవసరమైన పరికరాన్ని అందించి. కాలువల పూడిక తీయడం, చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి పనులు చేపడుతున్నారు. ఈ శుభ్రత కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ , మేయర్ , అసిస్టెంట్ కమిషనర్ , మరియు



హార్టికల్చర్ ఆఫీసర్, స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో ఎటువంటి అలసత్వం తగదని, తమ విధులను సక్రమంగా నిర్వర్తించని సిబ్బంది పై తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ

## –వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి
## –సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## – డిఎం అండ్ హెచ్ఓ జయలక్ష్మి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –**





మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ జయలక్ష్మి తనిఖీ చేసారు.ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ప్రజల ఆరోగ్యం పై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల స్నేహపూరితంగా మాట్లాడుతూ విధులు నిర్వహించాలని సూచించారు. రానున్న వర్షాలకు ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశ డే కార్యక్రమంలో జయలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ బి వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్వి, సిహెచ్ఓ రామకృష్ణ,హెల్త్ సూపర్వైజర్ రత్న కుమార్,హెచ్ వి రాధిక, ప్రియదర్శిని, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, సిబ్బంది, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# సీడీపీఓ సలోమి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

## –అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికలకు చిరుధాన్యాల చిక్కి పాకెట్ల అందజేత

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–**



మండలంలోని మాచినేనిపేట తండా అంగన్వాడి కేంద్రంలో మంగళవారం సిడిపిఓ సలోమి ఆధ్వర్యంలో కిశోర(యుక్త వయస్సు)బాలికలకు బాల్యవివాహాలు,చట్టాలపై అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సిడిపిఓ సూచించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు.చిన్న వయస్సులోనే పెళ్లి చేసుకోవడం వల్ల యువతులు మానసికంగా, శారీరకంగా కృంగిపోతారని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని సిడిపిఓ సలోమి అన్నారు. అనంతరం 14 నుంచి 17 సంవత్సరాలు ఉన్న కిశోర బాలికలకు చిరుధాన్యాల చిక్కి సిడిపిఓ సలోమి, సూపర్వైజర్ లక్ష్మి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భూక్యా లలిత, స్రవంతి,హెల్పర్ భూక్యా బుజ్జి,కిశోర బాలికలు,తల్లులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిర్మాణ వ్యర్థాలు వేసినందుకు జరిమానా

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 45వ డివిజన్లో ఓల్డ్ బస్ స్టాండ్ బ్యాక్ సైడ్ రోడ్ లో బిల్డింగ్ వేస్ట్ మెటీరియల్ పోసినందుకు ఫైన్ 2500/–రూపాయలు చెత్త పోసినందుకు ఫైన్ 1000/– రూపాయలు%ఁ% ఇసుక పోసినందుకు ఫైన్ 3000/– రూపాయలు ముగ్గురు ఇంటి యజమానులకు ఫైన్ విధించిన మున్సిపల్ అధికారులు 45 డివిజన్లో మొత్తం 6500/– రూపాయలు ఫైన్ విధించడం జరిగినది.

## భూసమస్యలపై దరఖాస్తులు వెల్లువ..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
తెలంగాణ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు ఉన్న పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుండి గ్రామ సభలు ప్రారంభించారు.రెవిన్యూ గ్రామాల ప్రకారం ఏర్పాటు చేసిన తొలి రోజు తనికెళ్ళ,అమ్మపాలెం గ్రామాల్లో రైతు సదస్సు ను నిర్వహించారు.ఆయా గ్రామ రైతులకు వున్న భూసమస్యలను సర్వే నెంబర్ సవరణ,భూమి సవరణ,సాదనైనామ కు సంభందిన సమస్యలపై మొత్తం 315 దరఖాస్తులను సంభందిత అధికారులకు తహసీల్దార్ రాము,అర్ ఐ లు అశోక్ కుమార్,రమేష్ అందించారు.తనికెళ్ళ గ్రామంలోని 219 మంది రైతులు దరఖాస్తులు అందించగా, అమ్మపాలెం గ్రామంలోని రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని 96 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.రైతులకు ఆన్లైన్ నెంబర్ పక్రియా కోసం కౌంటర్ లో దరఖాస్తులను పరిశీలించి రిజిస్టర్ లో నమోదు చేసిన తదుపరి రైతులకు రసీదు లు అందించారు.పాల్గొన్న అధికారులు గిరి,వెంకటకృష్ణ, అనీఫ్, అనంతు, మదార్ పాల్గొన్నారు.

## పాస్టర్‌కు వీడ్కోలు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఈ రోజు కొత్తలింగాల విచారణ బాలయేసు దేవాలయంలో గత ఏడు సంవత్సరాలుగా విచారణ గురువ ులుగా సేవలందించిన రెవ. ఫాదర్ స్మైలెన్ మారియో గారికి సంఘ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, గాజులు ముత్తమ్మ, హెచ్చు నాగులు, పగిడిపల్లి శరత్, జాస్తిపల్లి సంఘం రామారావు, సుదర్శన్, మరియు పెద్ద జమలమ్మ, సులోచన, యూత్ సభ్యులు ప్రతాప్, విజయ్, వినయ్ మరియు రాయిగూడెం ప్రజలు పాల్గొన్నారు. నూతన విచారణ గురువులు పి. సంపత్ కుమార్ కి స్వాగతం పలికారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన యలమందల జగదీష్




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రఘునాథపాలెం మండలం నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శి ప్రమాణ స్వీకారం కి ముఖ్య అతిథిగా నగర కమిటీ అధ్యక్షులు యలమందల జగదీష్ పాల్గొని నూతనం గా ఎన్నికైన మండల అధ్యక్షులు రచమళ్ళ శంకర్, కార్యదర్శి నీడిగొండ వెంకటేశ్వర్లు తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ మండల కమిటీ వారు నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం తల్లాడ పట్టణ,మండలం నూతన కమిటీ ఎన్నికలో పాల్గొన్ని కొత్త కమిటీ నీ ఎన్నుకున్నారు.తల్లాడ మండల నాయకులు నగర అధ్యక్షులు జగదీష్ కమిటీ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహ రావు,జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు. నంద్యాల రాము,సురభి సైదులు,అద్దంకి పాపారావు, శ్రీ రాములా విజయ్,సురభి సందీప్, చిట్యాల సైదాబాబు, కొల్లపాక గౌస్ బాబు,రసమ్మల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు ప్రభుత్వ లక్ష్యం ......

**–రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**–నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):/ నేలకొండపల్లి, జూన్ 03:** పేదలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సజావుగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు .మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత స్వాలు, శంకుస్థాపనలు చేసారు.ముజ్జుగూడెం గ్రామంలో 16 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన పశుసంవర్ధక శాఖకు చెందిన సబ్ సెంటర్ నూతన భవనాన్ని మంత్రి ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామంలో 30 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించ నున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, భైరవుని పల్లిలో 4 కోట్ల 72 లక్షల 50 వేలతో భైరవునిపల్లి నుండి నాచేపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణానికి, చెన్నారం గ్రామం ఎస్సి ప్రదేశాలలో 22 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. బోదులబండ గ్రామం ఎస్సి కాలని, ముస్లిం బజార్ లలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. అభివృద్ధిలో భాగంగా పశు సంవర్ధక శాఖ ఆసుపత్రిని ఇప్పుడే ప్రారంభించుకున్నట్లు మంత్రి తెలిపారు. గత పాలకులు అందించిన సంక్షేమ పథకాలను కూడా మన ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, మహి ళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించావ ుని అన్నారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహా యం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని, 21 వేల కోట్లు రుణమాఫీ చేశా మని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు తప్పనిసరిగా అందిస్తామని, మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరుపే దలకు ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు నాలుగు విడతలుగా 5 లక్షల రూపాయల సహాయం ఇందిరమ్మ ఇంటి కోసం అందిస్తామని అన్నారు.ముజ్జుగూడెం నుంచి గువ్వలగూడెం రోడ్డు 2 కోట్ల 60 లక్షలతో మంజూరు చేసామని, త్వరలోనే వాటి నిర్మాణ పనులకు శంకు స్థాపన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విడతలవారీగా అభివృద్ధి పను లను పూర్తిస్థాయిలో చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. శ్రీనివాసరావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏడిఏ సరిత, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో ఎర్రయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై 3153 దరఖాస్తుల స్వీకరణ ...

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలో 19 మండలాల పరిధిలోని 37 గ్రామాలలో మంగళ వారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు లలో ప్రజలనుంచి భూ సమస్యలపై 3153 దరఖాస్తులను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగ ళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం ముందస్తుగా ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మం డలం, బోనకల్ మండలాలను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించి ప్రజల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన 19 మండలాల్లోని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలోని రెవెన్యూ బృందం సందర్శించి భూ హక్కులకు సంబంధించి ఉన్న సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని, భూభారతి చట్టం నిబంధనలకు ప్రకారం ఈ సమస్యలను పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.మంగళవారం జిల్లాలోని 19 మండలాల్లోని 37 గ్రామాలలో రెవెన్యూ బృందాలచే సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి 3153 భూ సమస్యలు స్వీకరించామని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగినప్పుడు సమస్యలపై దరఖాస్తులు అందించాలని, దరఖాస్తులతో పాటు ప్రజల వద్ద అందుబాటులో ఉన్న ఆధారిత డాక్యుమెంట్లను పూర్తిస్థాయిలో తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
వ్యవసాయ శాఖ, రాజేంద్రనగర్ వ్యవసాయ విద్యాలయం సంయుక్తంగా నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం కామేపల్లి రైతు వేదిక నందు మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి తారా దేవి మాట్లాడుతూ రైతులు స్వయంగా విత్తనాలు తయారు చేసుకోవాలని అన్నారు. డబ్లయూ జి ఎల్ 44 వరి రకం మినీ కిట్, ఎం జి జి 385రకం మినీ కిట్ లను పంపిణి చేశారు. నాణ్యమైన విత్తనాలను ఎవరికి వారు తయారు చేసుకుని విత్తనాల విషయంలో స్వయం ప్రతిపత్తి సాధించాలని మిగతా వారికి విత్తనాలు పంచాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కొండాయిగూడెంఅధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాబు సింగ్. కామేపల్లి సీఈఓ జి నాగయ్య. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య సీతారాములు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్. దమ్మాలపాటి సత్యనారాయణ. మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య.ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

